# శ్రీకృష్ణుల వారి రూపు

మడికి సింగనామాత్యుడు తన జానపద సాహిత్యంలో శ్రీకృష్ణుల వారి రూపు ఎంత మధురంగా వర్ణించారో చూడండి

నల్లని మేనున్నతమయిన యురము
దెల్లదంబుల మించు తెలు గన్నుగవయు
నెరిజడ చొళ్ళెము నిటల రేఖయును
జిరునవ్వు మోమును జేత వేణువును
పాయక జిగి మించు పసిడి చేలయును
దలబురిపెనవు కదంబ మంజరియు
ధళధళ వెలిగెడు దంతధీధితియు
గలరూపు మోమున గట్టినట్లుండు

అలాగే తన అన్న బలరాముసితో కలిసి కంసుడి కొలువులోకి వెళ్ళిన రీతి ఎంత రమ్యంగా చెప్పారో చూడండి

కరిమదరక్త పంకములచే మేన
దొరగెడు ఘర్మ బిందువులును నరయ
హరి మేను చిత్రవనాంబుద మనగ
నరుదార జూపట్టె నందంద చూడ
గజదంతములుదాను కామపాలుండు
భుజశిఖరంబుల బొలువొంద దాల్చి
దారుణతర దండధరయుగ్మమనగ
గౌరత మల్లరంగము సొచ్చి నిలువ



మాగంటి వంశీ మోహన్ www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com

గోరి మల్లులకెల్ల కులిశమై, ప్రజకు
ధారుణీ నాథుడై, తల్లిదండ్రులకు
బసి బాలుడై యొప్పు, పంకజాక్షులకు
నసమాస్త్రుడై, వల్లవాళికినెల్ల
బరమాప్తుడై, యతిప్రతతికి నెల్ల
బరతత్త్వమూర్తియై, బంధు సంతతికి
దైవమై, రోహిణీతనయుడు దాను
నావిష్ణుడరుదెంచె నందరుజూడ

Keywords: maDiki singana vAri dwipada padyamulu, jAnapada sAhityamu lO dwipada padyAlu, maDiki singanAmAtyuDu, SrI kRishNa bhagavAnuni rUpu, balarAmuDu, kamsuni koluvu



PDF created with pdfFactory trial version www.pdffactory.com